పెళ్ళికూతురు సగం ఒప్పుకుంది, తతిమ్మా సగం చెంగయ్య మామ ఒప్పేసుకుంటాడు - అనుకుంటూ వెళ్ళిన శివుడి మాటలు విని, అగ్గి మీద గుగ్గిలం అయిన చెంగయ్య, "ఉద్యోగం సద్యోగం అంటూ ఏమీ లేకుండా, ఎలుకల్నీ, బల్లుల్నీ పట్టుకుని ఊరు మీద తిరిగే సోమరికి, నా కూతుర్నిచ్చి చేస్తానా? వెళ్ళు! వెళ్ళు!" అనేశాడు.

చెంగయ్య మాటలు శివుడికి చాలా అవమానం అనిపించాయి. ఆ రాత్రి వాడికి ఒక వింత కల వచ్చింది. శివుడు సముద్రంలో ఈదుతున్నాడు. సముద్రంలో, ఒక నల్లటి గిరజాల జుట్టు మనిషి మునిగి పోతూ కనిపించాడు. శివుడు అతణ్ణి కాపాడే ఉద్దేశంతో ఒడ్డు దాకా తోసుకువచ్చాడు. అదే సమయంలో, ఒక పెద్ద అల వచ్చి తాకడంతో ఇద్దరూ ఎగిరి ఒడ్డున పడ్డారు. ఐతే, గిరజాలవాడు ఒక గొయ్యిలోనూ, శివుడు ఒక ఇసుక దిబ్బ మీదా పడడం జరిగింది. ఆ మరు క్షణం శివుడికి

మాచిరాజు కామేశ్వరరావు



మెలుకువ వచ్చేసింది. ఈ వింతకలకు అర్థం ఏమిటో శివుడికి బోధపడలేదు. ఊరుకు అల్లంత దూరంలో వున్న అడవికి ఆవల కొండ గుహలో వుండే మెల్లకంటి బాబా, కలలకు అర్థాలూ, ఒక్కొక్క సారి వాటిని నిజం చేసుకునే మార్గాలూ చెబుతాడని, ఊళ్ళో జనం చెప్పుకునేవారు. తన వింతకల అర్థం తెలుసుకోవాలని శివుడు, ఆ బాబాను వెతుకుతూ బయల్దేరాడు.

అడవి మధ్యలో ఒక చోట సన్నటి గులకరాళ్ళ దారివుంది. శివుడు ఆ దారిలో కొద్దిదూరం వెళ్ళగానే, అనుకోకుండా ఉధృతంగా వర్షం ఆరంభమైంది. వాడు పక్కనే వున్న అమ్మవారి గుడి అరుగు మీద తలదాచుకున్నాడు. చూస్తూండగానే చుట్టూ చీకట్లు కమ్ముకున్నాయి.


ఆ సమయంలో అటుగా ఒక ఒంటెద్దు గూడు బండి వచ్చింది. దాన్ని చూడగానే శివుడి ప్రాణం లేచి వచ్చినట్టయింది. వాడు గబగబా దాని దగ్గరకు వెళ్ళాడు. వాడికి బండితోలుతున్న వాడెవడూ కనిపించలేదు. లోపల ఒక మనిషి పడుకుని వున్నాడు. శివుడు బండి లోపలికి పోయి అతణ్ణి పరీక్షించి చూడగా, ఒళ్ళు కుంపటిలా కాలిపోతున్నది. ఆ జబ్బు మనిషి మీద శివుడికి ఎక్కడలేని జాలీ కలిగింది. ఇతడెవరో కాని, సాధ్యమైనంత త్వరలో వైద్య సహాయం లేకపోతే చావుఖాయం–అనుకుంటూ, వాడు బండిని రాజధానీ నగరం కేసి నడిపించాడు.

నగరం చేరేసరికి సూర్యోదయం అవుతున్నది. శివుడు బండి ఆపి, అక్కడ కనిపించిన నలుగురు రాజభటులను, ''అయ్యా, ఈ దగ్గర్లో మంచి వైద్యుడెవరైనా వున్నారా?'' అని అడిగాడు.

రాజభటులు వాడికేసి అనుమానిస్తూ చూసి, ''ఇంతకూ నువ్వెవరివి?'' అంటూ కటువుగా ప్రశ్నించి, బండిలోపలికి చూశారు. ఆ మరుక్షణం భటుల్లో ఒకడు, ''బాబో! ఈ స్పృహలేకుండా పడివున్న వాడు గజదొంగ గుండన్న!'' అంటూ కేకపెట్టాడు.

భటులు బండిలో వెతికిచూడగా, గుండన్న పక్కన వున్న పెట్టెలో కొన్ని నగలూ, మరికొంత దొంగ సొత్తూ కనిపించింది.

''చూడబోతే నువ్వు, గుండన్నతోడు దొంగల్లా వున్నావ్!'' అంటూ భటుల్లో ఒకడు, శివుడి మెడపట్టుకున్నాడు. శివుడు బాధతో గిలగిల్లాడిపోతూ, ''అయ్యా, నాకు దొంగత



నాలు చేసేంత తెలివీ, ధైర్యం వుంటే, నా మెడ వీ గు ప్పేట చిక్కేదికాదు. రాత్రి నాకొక వింత కల వచ్చింది. దాని అర్థం ఏవి టో తెలు సి కు నేందు కు అడవికి ఆవల కొండ గు హిలో ఉన్న మెల్లకంటి బాబా దగ్గరకు బయ ల్దేరి, గ్రహి చారం బావోక దారితప్పి ఇటు వచ్చి, ఫ్రీ పాల బడ్డాను," అన్నాదు.

ఆ వెంటనే భటుడు, శివుడి మెడపట్టు వదిలి, "అ మాట ముందే చెబితే పోలా! నేన్రూ, నీలాగా అ మెల్లకంటి బాబా భక్తుణ్ణి. ప్రితి అవ్రూ వాస్యి రోజూ వెళ్ళి, ఆయన దర్శనం చేసి కుంటూ ంటాను. ఏమైనా ఉద్యోగ ధర్మం పాటించాలి! న వ్వా బాబా భక్తుడివో లేక గజదొంగ అను చర డివో, ఆ వు హారాజుగారే తేల్చాలి," అంటూ రాజుగారి దగ్గరకు తీసి కు పోయూ దు. ఆ విధంగా దొంగ గు ండన్న, కొత్వాలు దగ్గరకూ, శివుడు కొలు మతీరివున్న రాజుగారి దగ్గరకూ చేరారు. భటు దు, జరిగిందంతా రాజుగారికి విన్నవించాదు.

రాజు, శివుడికేసీ పిరీ౯గా చూసీ, ఒకసారి తలపింకించి, "ఒరే, గజదొంగ గు ండన్న సిహి చర డా! న వ్వా చెప్పుకోవలసిందేవైనా వున్నదా?" అని అడిగాదు.

శివుడు చేతు లు జోడించి, "వు హారాజా! నేను గు ండన్న సిహిచర ణ్ణీకాదు, అను చర ణ్ణీ కాదు," అని, తనకొచ్చిన వింతకల గు రించీ, ఆ తర్వాత జరిగినదంతా రాజుకు చెప్పాడు.

రాజు చిరు నవ్వు నవ్వి, దాపిటనేవున్న రాజగు రు మాకేసీ చూశాదు. రాజగు రు మా శివుడికేసీ జాలి పిదు తూ న్నట్టు చూసీ, "ఒరే,

నువ్వు వింతకలలో నీటమునుగుతున్న గిరజాలవాణ్ణి రక్షించబోయి, ఆ ప్రయత్నంలో ఒడ్డునపడిన చేపలా చిక్కుల్లో పడ్డావు" అని నవ్వి, రాజుతో, "వీడు నిర్దోషి, మహారాజా!" అని చెప్పాడు.

అది విన్న శివుడు ఉత్సాహంగా, రాజగురువుతో, "స్వామీ, నమస్కారం! నేనామెల్లకంటి బాబా దర్శనానికి వెళ్ళే శ్రమ తప్పించారు," అన్నాడు.

అంతలో పక్కనవున్న గదిలోంచి, పన్నెండేళ్ళ రాజకుమారి కెవ్వుమని కేకలు వేస్తూ, తండ్రి దగ్గరకు పరిగెత్తుకు వచ్చింది జడను అటూ ఇటూ ఊపుతూ. ఆమె జడను ఒక బల్లి కరుచుకుని ఉండడం, శివుడి కంట బడింది. బహుశా, రాజకుమారి జడలోని మల్లెలలో ఉన్న ఏదో పురుగును పట్టుకునేందుకు బల్లి అక్కడ చేరి ఉంటుంది!

శివుడు చప్పున ముందుకు పోయి, బల్లి మెడను రెండు వేళ్ళ మధ్య అదిమి పట్టుకుని ఇవతలికి వచ్చాడు. యువరాణి ఇది కలా నిజమా అని ఆశ్చర్యపోతూ చూస్తూన్నంతలో వాడు చకచకా వెళ్ళి, బల్లిని రాజప్రాసాదం గోడ మీదుంచి అవతలకు విసిరివేసి తిరిగి వచ్చాడు.


"ఎంత ధైర్యం! బల్లులంటే నీకు భయంలేదా?" అని అడిగింది యువరాణి శివుణ్ణి.

ఆమె ప్రశ్నకు శివుడు వినయంగా, "మా ఊళ్ళో ఎవరి ఇంట బల్లులు, ఎలుకలు ఉన్నా, నేను పట్టి దూరంగా విడిచి వస్తూంటాను. బల్లిని చంపడం, పిల్లిని చంపడం మహాపాపమంటారు గదా!" అన్నాడు.

అప్పటివరకూ జరుగుతూన్నదంతా ఆసక్తిగా చూస్తూన్న మహారాజు శివుడితో, "నీకు రాజ ప్రాసాదంలో బల్లులే కాదు, ఇతర పురుగూ పుట్రా చేరకుండా చూసే ఉద్యోగం ఇవ్వదలిచాను, ఇష్టమేనా?" అన్నాడు.

"అంతకన్నా నాక్కావలసింది మరేంలేదు, మహారాజా!" అన్నాడు శివుడు తలవంచి.

ఈ విధంగా సోమరి శివుడికి రాజుగారి దగ్గర ఉద్యోగం దొరికింది. ఈ సంగతి విన్న చెంగయ్య, తన కూతురు నీలవేణిని, శివుడికిచ్చి ఊరివాళ్ళందరూ ఆశ్చర్యపడేలా అట్టహాసంగా పెళ్ళిచేశాడు.



కిష్టప్ప ఉరితాడు!

పాతికేళ్ళ క్రితం కట్టు బట్టలతో ఇరవైయేళ్ళ యువకుడిగా కొండూరుకు వచ్చిన కిష్టప్ప ఇవాళ ఆ గ్రామంలో చెప్పుకోతగ్గ రైతుల్లో ఒకడు. రాత్రీ పగలూ అని చూడకుండా కష్టపడడమే తన ఎదుగుదలకు కారణం అని కిష్టప్ప అనుకుంటాడు. అయితే, గ్రామస్థులు మాత్రం అతడి పిసినారితనాన్ని చాటు మాటుగా దెప్పిపొడుస్తూ, ఎందుకూ కొరగాని ముష్టి చెట్టుగా అతన్ని చెప్పుకుంటారు.

సకాలంలో వర్షం కురవడంతో ఆయేడు వేరుశనగపంట బాగా పండింది. గిట్టుబాటు ధర పలకడంతో రైతులందరూ పంటను అప్పటికప్పుడే అమ్ముకున్నారు. కిష్టప్ప మాత్రం ఇంకా ఎక్కువ ధర కావాలని శనక్కాయలను ఎండబెట్టి నిలువచేసి కళ్ళంలో తనే కాపలా కాయసాగాడు.

అయితే, ధర పెరగకపోగా, రోజురోజుకూ దారుణంగా పడిపోసాగింది. ఆ పరిస్థితిలో నష్టాన్ని తట్టుకోలేని కిష్టప్ప, ఒకనాడు అమావాస్య కట్టేపలుపు పేని తనమెడకు తగిలించుకుని పశువుల కొట్టంలో ఉరేసుకోబోయాడు. సమయానికి అటుకేసి వచ్చిన పక్కింటి పాలేరు జల్లయ్య, దాన్ని చూడ్డంతో పరుగున వెళ్ళి, వాసానికి కట్టిన ఉరితాడును తెగకోసి, కిష్టప్పను నేలపైపడుకోబెట్టి, ముఖం మీద నీళ్ళు చల్లాడు. కళ్ళు తెరిచి చుట్టుపక్కల కలయజూసిన కిష్టప్ప, "ఒరే, జల్లయ్యా, మామూలు తాడనుకుని బంగారంలాంటి పలుపును రెండుగా తెగకోసి పనికిరాకుండా చేశావే! దాని ఖరీదు ఇవ్వకపోతే ఊరుకోను," అన్నాడు.

– మంజుభారతి





సీతారామయ్యగారి పనివాడు

బలిపిఠంలో మూడే శేఖర్ర డనే వాడికి పిసీ ప్రాయు ంలోనే, తలిదం్రడ్రు లిద్దర్రూ పిడవ ప్రివూ దంలో వు రణాస్తు, వే నవూ వు జోగ్ర లు తన ఇంటికి తీసుకెళ్ళాడు. ఆయన భార్య వెంకమ్మకు, శేఖర్ర ణ్ణి పేంచి పేద్ద చేయు డం ఇష్టం లేదు . అందు కని, ఇంటి పినంతా వాడి చేత చేర్ర్పు ంచడవు కాక, రోజూ ఏదో వంకపెట్టి వాణ్ణి తిట్టేది, కొట్టేది. శేఖర్ర డు కిక్కుర్ర వు న కుండా, ఆమె ఆగడాలను సహించేవాడు .

అది గవు నించినజోగ్ర లు , ఆవు నీ విషియు మైవు ందతిస్తు, "నీకు నావీ ద లేనిపాని అవు వూ నం కానీ, నేను నీ వే నల్లు ణ్ణికన్నబిడ్డకంటే ఎక్కువగా చూ సి కుంటు న్నాను . కావాలంటే శేఖర్ర ణ్ణే అడిగి చూ డు !" అన్నది వెంకమ్మ వెంటనే.

జోగ్ర లు , "శేఖరుడు మెతక మనిషి. వాణ్ణి పిలిచి అడిగితే, రాచిరంపాన పేడు తు న్న నీ గు రించి కూడా పోల్లు వూ ట అనడు. ఆ మంచితనానికైనా కరిగి నువ్వు నీ ప్రవర్తన వూ ర్చుకోవాలి," అన్నాడు. వెంకమ్మకు కోప మొచ్చి, "నీ మేనల్లుడు నిజంగానే మెతక వు నిషీ అయి తే, శివపిఠంలోని సెతారావు య్య ఇంటికి పంపు. అక్కడెన్నాళ్ళు పని చేస్తాడో చూ స్తాను !" అన్నది.

"నేను బ్రతికుండగా, నా వే నల్లు ణ్ణి పిరా యి ంట పినికి పింపివు ంటావా? నీది నాలు కా, తాటిపిట్టా?" అంటూ అరిచాడు జోగ్ర లు .

ఈ గొడవంతా చూ సీ శేఖర్ర డు , "వూ వయ్యా ! అత్తయ్య నన్ను రాచిరంపాన పేడు తోందని నేననలేదు . అందు కని దాన్ని గు రించి ఇక వూ ట్లాడొద్దు. ఐతే, నువ్వు చెప్పేవన్నీ అబద్ధాలు కావని అత్తయ్యకు రు జువుచేయూ లి కదా! నేను మెతక వు నిషీనని రు జువుచేసి కునేం దు కు కొన్నాళ్ళ శివపిఠంలో సెతారావు య్య గారి దగ్గర పిని చేసొస్తాను ," అన్నాడు .

శేఖర్ర డి పిరిస్థితి తన ఇంట్లోకంటే, సెతా రావు య్య ఇంట్లోనే మెరుగ్గావుండొచ్చునని భావించి, జోగ్ర లు కూడా అందు కంగీకరిం చాడు . అలా శేఖర్ర డు , సెతారావు య్య దగ్గర పినివాడు గా చేరాడు .

జొన్నలగడ్డ రామలక్ష్మి



ఇక, సీతారామయ్య విషయానికొస్తే, శివపురంలో ఆయన పేరుమోసిన వ్యాపారే కాక, గొప్ప వ్యవహారజ్ఞుడని కూడా పేరు. భార్య అరుంధతి అనుకూలవతి కావడం, కొడుకులూ, కూతుళ్ళూ కలిసికట్టుగా ఒకే ఇంట్లో ఏక కుటుంబంగా ఉండడం, ఆయన వ్యవహార దక్షతకు నిదర్శనంగా చెప్పుకుంటారు. ఇంటా బయటా కూడా ఎవరికే సమస్య వచ్చినా, అంతా తననే సంప్రదిస్తారని, ఆయనకెంతో గర్వంగా ఉండేది.

కొన్నాళ్ళకు సీతారామయ్య పిల్లలు పెద్దవాళ్ళయి బాగా వృద్ధిలోకి వచ్చారు. వయసు పైబడుతున్న సీతారామయ్యకు విశ్రాంతి అవసరం అని, వాళ్ళు క్రమంగా వ్యవహారాలన్నీ తామే చూసుకుంటూ, సమస్యలను తండ్రిదాకా రానిచ్చేవారు కాదు. ఇది తెలిసిన బయటివాళ్ళు కూడా సలహాలకు సీతారామయ్య వద్దకు రావడం తగ్గించారు.

సీతారామయ్య అంతా తనను నిర్లక్ష్యం చేస్తున్నారని అనుమానించాడు. దానికితోడు వృద్ధాప్యంవల్ల కోపం, చిరాకు ఎక్కువయ్యాయి. అది భరించలేక అరుంధతి, ఆయన సంరక్షణ తనవల్ల కాదని, ఆ బాధ్యతను పిల్లలకప్పగించింది. కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, మనుమలు, మనవరాళ్ళు, ఆయనను వంతుల వారీగా సేవించుకునేవారు. వాళ్ళెంత జాగ్రత్తగా చూస్తున్నా, సీతారామయ్య తనకేదో లోటు జరిగిందని ప్రతిరోజూ రభస చేసేవాడు.

చాలా రోజుల తర్వాత, వాళ్ళింటికి చుట్టపుచూపుగా వచ్చిన పెద్ద కోడలి తాతగారు నరసింహం, ఈ గొడవంతా విని, సీతారామయ్య ప్రవర్తనకు నొచ్చుకున్నాడు. అప్పుడు అరుంధతి, ఆయనకు ఇటీవల తమ ఇంట్లో అందరికీ సీతారామయ్య సమస్యగా మారినవైనం చెప్పింది.

అది విన్న నరసింహం నవ్వి, ''కొన్నేళ్ళ క్రితం నాకూ, మీ ఆయనకొచ్చిన సమస్యే వచ్చింది. అప్పుడు మీ ఆయన నా అవసరాలన్నీ చూసేందుకు ప్రత్యేకంగా వేరే బయటి మనిషిని పెట్టుకోమన్నాడు. ఆ తర్వాత మా ఇంట్లో ఏ గొడవలూ లేవు. కాబట్టి మీరూ అదే పనిచేయండి,'' అని సలహా ఇచ్చాడు.


ఆ సలహాను అరుంధతి వెంటనే అమలు చేసింది. ఐతే, సీతారామయ్యకు ఈ ఏర్పాటు నచ్చలేదు. ఇంట్లో వాళ్ళకు తనంటే వెగటు పుట్టి, వేరే పనివాళ్ళచేత సేవలు చేయిస్తున్నా

రని అయ్య నకు ఉక్రోషంగా మాడి, ఆ కోపా న్నంతా పనివాళ్ళ పీద చూపించేవాడు. అంద్రు వల్ల ఏ పనివాడూ అయ్య న దగ్గర ఎక్కువ రోజులు పనిచేసువాడు కాదు. అయ్య నకు పనివాడు దొరకడం కష్టమైంది. ఈ గడ్డుపరి స్థితు ల్లోశేఖర్రు డు, సెతారావు య్య దగ్గర పనికి కుదరడం, ఇంట్లో అందరికీ సింత ప్తి కలి గించింది.

శేఖర్రు డు, సెతారావు య్య న భక్తిశ్రద్ధలతో సువిస్తూ, ఏ రోజూ దేనికీ లోటు రానిచ్చేవాడు కాదు. వాడేం చేసినా అయ్య న ఏదో ఒక లోపాన్నెత్తి చూసువాడు. ఏదో వంక పేట్టి వాణ్ణి తిట్టేవాడు. అయ్య నేవు న్నా శేఖర్రు డు చిర్రు నవ్వూన్వేవాడు. ఇది చూసీ సెతారావు య్యకు కోపం పేరిగి పొయ్యే ది. అలా వూ డు వూ సాలు గడిచాయి. శేఖర్రు డిసిహినం సెతారావు య్యకు ఆశ్చర్యాన్ని కలిగించగా, ఒక రోజున అయ్య న, వాణ్ణి, ''ఇంతగా నిన్ను తిడు తు న్నాన . ఐనా, నీకిక్కణ్ణించి వెళ్ళిపోవాలనిపించడంలేదా?'' అని అడిగాడు.

శేఖర్రు డు నవ్వి, ''ఈ ఇంట్లో అందరూ వు ంచివాళ్ళ. నేనిక్కడ కడు పునిండా తింటు న్నాను. కంటి నిండా కును కు తీస్తున్నాను. ఆపైన పీ వంటి పేద్దలు తిడితే, అందు లో బాధపిడవలసిందేవు ంది? పేద్దల తిట్లే పీన్న లకు దీవెనలని సామెత గదా! నేనిక్కణ్ణించి వెళ్ళను,'' అన్నాడు.

ఈ వూ టలు వినగానే సెతారావు య్యకు, శేఖర్రు డిపైఅభిమానం పుట్టినా, ఎలాగైనా వాణ్ణి ఇంట్లోంచి పిరుసీ, తన వాళ్ళ చేత పిన లు చేయ్యించు కోవాలన్న పిట్టుదల వూ త్రం



సిడలలేదు. ఇలావూడగా-సెతారావు య్య కోసివే అన్నట్లు, ఒక రోజున వాళ్ళింటికి ఓ సాధు మాచ్చాడు. ఇంటివాళ్ళిచ్చిన భిక్షను స్వీకరించి, ''నాకీ ఇంటి వు నుషు లందరూ నచ్చారు. వీ లో ఒకొక్కరు ఒకొక్కటి చొప్పున ఏదైనా కోరుకోండి. కోరిక న్యాయమైనదైతే నేను తీర్చగలను,'' అన్నాడు.

సెతారావు య్య కొడు కులు, అల్లు ళ్ళ వ్యాపారంలో అభివ ద్ధిని కోరారు. కూతు ళ్ళ, కోడళ్ళ కలతలు లేని కాపురాల్ని కోరారు. వు నువలు, వు నవు రాం డ్ర చదు వుబాగారావా లని కోరారు. అరు ంధతి తాను స్ని వు ంగళిగా పావాలని కోరు కుంటే, సెతారావు య్య వూ త్రం, ''నా వు నుషు నాకూసువలు చేయ్యా లి!'' అన్నాడు. సాధు మాచిన్నగా నవ్వి, ''తథాస్తు!'' అన్నాడు.

అప్పుడు సెతారావు య్య, శేఖర్ ణ్ణిపిలిచి, ''వీడు కొద్ది వూ సాలు గా నాకు ఎనలేసిసువలు చేస్తున్నాడు . వీణ్ణి కూడా వూ ఇంటి వు నిషీగా భావించి, అడిగిన వరవి వ్వండి,'' అన్నాడు .

శేఖర్ డు భోగభాగ్యాలు కోరు కుంటా డనీ, ఆ విధంగా వాడు తమ ఇల్లు వదిలి వెళ్ళి పోతే, వు ళ్ళీ ఇంట్లోవాళ్ళే వంతు ల వారీగా తనకు పిన్ లు చేస్తారనీ ఆయు న ఆశ. కానీ శేఖర్ డు వూ త్రం, ''నా యు జవూ ని సెతా రావు య్యగారికి శాంతం, సిహిను ప్రిసాదించి దీర్ఘాయుు ష్షు చేయు ండి,'' అన్నాడు .

సాధు వూ ''తథాస్తు!'' అని, ''కోరిమాటే భోగభాగ్యాలనిచ్చి, నీకీ దాస్యజీవితం న్ ంచి విము క్తి కలిగించిమాడేవాణ్ణి. ఇలాంటి కోరిక కోరావేవు టి?'' అన్నాడు నవ్వుతూ .

''అయ్యా ! ఈ కుటు ంబంలో ప్రితి ఒక్కరూ ఎంతో వు ంచివారనే కదా, తవు కు వీరి కోర్కెలు తీర్చాలనిపించింది! సెతా రావు య్యగారు న్ను తిట్టినా, ఇంట్లో అందర్నీ ఎలా తిడతారో అలాగే నన్నూ తిట్టేవారు . కానీ తిట్టడం వల్ల ఆయు న ఆరోగ్యం పాడౌతు ంది. ఇంట్లో వు న్ షు లూ ఒకొక్కరే ఆయు నకు దూ రంగా మాటు న్నారు . ప్రిస్తుతానికి భరిం చినా, ఏదో ఒక రోజున నా సిహినానికీ పిరీ రావచ్చు. నేనాయు న్ను వదిలి పేడితే వు ళ్ళీ ఆయు నకు సరైన సేవకుడు దొరకడం కష్టం. నేను కానీ, వు రెవ్వరు కానీ కలకాలం ఆయు న్ను సువించు కోగలగాలనే, నేనాయు నకు శాంతం, సిహినం ప్రిసాదించవు ని కోరు కున్నాను ,'' అన్నాడు శేఖర్ డు .

ఈ వూ టలకు సెతారావు య్య చలించి పోయు , ''నా గు రించి ఇంతగాఆలోచించేనీమా పిరాయు వు నిషీవెలాగౌతావూ ఈ రోజు న్ ంచీ న్ వ్వ వూ లో ఒకడివి. న్ ష్యానన్ను సువిస్తూ, నా వు నిషీ నన్ను సువించినట్లే!'' అన్నాడు .

వెంటనే అందరూ సెతారావు య్య అభి ప్రాయు ంతో ఏకీభవించారు . ఈ విధంగా, వే నవూ వు కిచ్చిన వూ ట ప్రికారం శేఖర్ డు తాను మెతకమనిషినని రుజువు చేసు కు న్నాడు . ఐతే, తిరిగి వే నవూ వు ఇంటికివూ త్రం వెళ్ళలేదు. ఆ తర్వాత న్ ంచి శేఖర్ డు పినివాడిలాకాక, ఆ ఇంటి వు నిషీగా వాళ్ళతో కలిసిపోయు సువాధర్మానికి కొత్త ఆదర్శాన్ని నెలకొల్పాడు.



చందమామ క్విజ్ - 7

Co-sponsored by
Infosys FOUNDATION,
Bangalore

అన్నీ సరైన సమాధానాలు
రాసిన ఒకరికి బహుమతి
రూ. 250లు.*


ఈ క్విజ్‌లో అడిగే ప్రశ్నలన్నీ 2005 జనవరి–డిసెంబర్ మధ్య వెలువడిన చందమామ సంచికలలోని కథలు, శీర్షికల నుంచే ఉంటాయి. చదివిన జ్ఞాపకం ఉంటే వీటన్నిటికీ సమాధానాలు వెంటనే స్ఫురిస్తాయి. లేకుంటే పన్నెండు సంచికలను పక్కన పెట్టుకుని తిరగేస్తే ఇట్టే తెలిసిపోతాయి. కనుగొనడం కూడా చాలా సరదాగా ఉంటుంది.

*సరైన సమాధానాలు రాసినవారు ఒకరికన్నా ఎక్కువ మంది ఉన్నట్లయితే బహుమతి మొత్తం డ్రా ద్వారా తీసిన ఐదుగురికి సమానంగా పంచబడుతుంది.

మీరు చేయవలసిందేమంటే: 1. సమాధానాలు రాయండి. 2. పేరు, వయసు (16 ఏళ్ళలోపు ఉండాలి), పిన్‌కోడ్‌తో సహా పూర్తి చిరునామా రాయండి. 3. ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే పాల్గొనాలి. 4. చందాదారులైతే, ఆ నంబర్ రాయండి. 5. కవరు మీద చందమామ క్విజ్–7 అని రాసి, చందమామ పూర్తి చిరునామా రాసి మాకు పంపండి. 6. ఆగస్టు నెలాఖరులోగా మీ ఎంట్రీ మాకు అందాలి. 7. అక్టోబర్ నెల సంచికలో ఫలితాలు వెలువడతాయి.

1. శివభక్తితత్పరులైన 63 మంది నాయన్మార్లలో ఒకరు మాత్రమే మహిళ. ఆమె పేరేమిటి?
2. ధర్మం పట్ల శ్రద్ధగా ఉండటమే ఉత్తమ ధర్మమనే ధర్మసూత్రాన్ని తెలియజేసే జాతక కథ పేరేమిటి?
3. శరీరంలో రసాయనిక కర్మాగారంగా చెప్పబడే అతిపెద్ద అవయవం ఏది?
4. ఏటా సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆ రోజు ఎవరి జన్మదినం?
5. 1989వ సం.లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు చేసుకున్న 550 సం.ల నాటి బ్రహ్మాండమైన మర్రివృక్షం ఆంధ్రరాష్ట్రంలోని ఒక గ్రామంలో ఉంది. ఆ గ్రామం పేరేమిటి?
6. శివాజీని ఎక్కువగా ప్రభావితం చేసిన ఇద్దరు వ్యక్తులు ఎవరు?
7. 2002 జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న ప్రసిద్ధ దక్షిణ భారత రచయిత ఎవరు?

8. ఈ చిత్రం ఏ కథలో చోటు చేసుకున్నది?





విచిత్రమైన జాతకం

కళింగ రాజ్యంలో అనేకమైన గొప్ప నగరాలు ండేవి. వాటిలో దాంతిపురవు నే నగరానికి ప్రిభు మకళింగ్రు. అతనికి పేద్ద కళింగ్రు, చిన్న కళింగ్రు అని ఇద్దర్రు కొడ్రు కుల్రు. వీరి జాతకాల్రు పిరిశీలించిన దైవజ్ఞుల్రు ఇలా చెప్పార్రు :

తండ్రి తదనంతరం పేద్దవాడే రాజ్యానికి వస్తాడ్రు. చిన్నవాడిది మాత్రం చిత్రమైన జాతకం. అతని జీవితమంతా సన్యాసి యోగమే. కాని, మహారాజయోగం గల అద ష్టివంత్రు డ్రు కుమా ర్రు డ్రు గా పిుతాడ్రు !

కొద్ది కాలానికి రాజు కళింగ్ర కాలం చేశాడ్రు. జ్యేష్ఠు డ్రు సింహాసిన వు ధిష్టించాడ్రు. చిన్నవాడికి రాజప్రితినిధి పిదవి వచ్చింది. తనకు కలగబోయే కుమా ర్రు డ్రు వు హారాజు కాబోతాడని జ్యోతిష్కులు చెప్పిన మాట చిన్న కళింగ్రు కు బాగా వు నస్రు కు పిట్టింది. ఈ ధీమా తో అతడ్రు అన్నకు లొంగి మాడక స్వితంత్ర్రు డ్రు గా వ్యవహిరింపి సాగాడ్రు. ఉభయ్రు ల వు ధ్యా కలతల్రు ప్రారంభవు య్యా య్రు. కొన్నాళ్ళకు రాజు చిన్నవాణ్ణి బంధించవు ని ఆజ్ఞాపించాడ్రు.

అదే కాలవు ంద్రు బోధిసిత్వుడ్రు అవతరించి, కళింగరాజ్య వు ంత్రు లలో ఒకడ్రు గా ఉంటూ వచ్చాడ్రు. పేద్ద కళింగ్రు తరం నాటికి అతడ్రు బాగా వ ద్ధుడయ్యా య్రు. కుటు ంబ ేవు ం కోరిన ఆ వ ద్ధవు ంత్రి చిన్నకళింగ్రు వద్దకు వచ్చి, రహస్యంగా రాజాజ్ఞను వెల్లడించాడ్రు. రాను న్న అపవు నాన్ని తలపోశాడ్రు చిన్నవాడ్రు.

"తాతా! అన్నివిధాలా నాకు నీవే హితుడవు. ఆనాడ్రు జ్యోతిష్కుల్రు చెప్పిన వు టల్రు నీకు తెల్రు స్రు కదా! అవి ఫలించడవు నిజమైతే నా కోరిక నెరవేర్చవలసిన బాధ్యత నీపై మన్నది. ఇదిగో, నా పేర్రు గల ఉంగరం, నా శాల్రు వా, నా ఖడ్గం, ఈ మూడూ ఎవడైతే నీ వద్దకు తెచ్చి ఆనవాల్రు చూపిస్తాడో, వాడే నా కొడ్రు కని గుర్తుంచుకో. నీ చేతనైన సహాయం కూడా చెయ్యి," అని చెప్పి అప్పటికప్పుడే


బయ్పు లు దేరి రెండవ కంటికి తెలియ్పు కుండా అరణ్యాల్లోకి పారిపోయూ ర్పు .

ఆ రోజుల్లో వ్పు గధరాజుకు లేకలేక ఒక కుమార్తె కలిగింది. ఈమె జాతకం చూసిన జ్యోతిష్పు క్కలు , ''ఇది ఒక చిత్రమైన జాతకం. రాజకువూ రి జీవితం ఒకసన్యాసినిగా గడ్ర మిా త్పు ంది. ఐతే, ఆమెకు మహారాజయెూ గంగల కువూ ర్పు ర్పు షిటతాడ్పు ,'' అని చెప్పార్పు .

ఈ సంగతి తెలియ్పు గానే సావ్పు ంతరాజు లందర్పూ రాజకువూ రిని పేళ్ళాడాలని వచ్చి పొటీల్పు పిడసాగార్పు . రాజుకు గట్టి చిక్కే వచ్చింది. వీరిలో తన కూత్పు ర్ని ఏ ఒకరికి ఇచ్చినా తక్కినవార్పు క°గట్టి పిగ తీర్చ్పుకోవడం సిహిజం. కవ్పు క, ఈ అపాయ్పు ం న్పు ంచి తప్పించ్పు కోడానికి నిశ్చయ్పు ంచాడ్పు . గత్యంతరం లేక భార్యనూ , కూతుర్నీ వెంట బెట్టుకుని మారు వేషంతో అరణ్యాల్లోకి పిలాయ్పు నవ్పు య్యాడ్పు .

నదీతీరాన సదుపాయమైన స్థలంలో ఒక చిన్న కుటీరం నిర్మించ్పు కుని అంద్పు లో వ్పు గ్న ర్పూ కాల°పిం చేస్తూ వచ్చార్పు . వీరి కుటీరానికి కొంచెం ఎగువనే కళింగరాజ షిత్రు ని కుటీరం ఉన్నది.

ఒకరోజున, కుమార్తెను కుటీరంలో వదలి, వ్పు గధ రాజదంపిత్పు ల్పు కందవ్పూ ల ఫిలా ద్పు లకోసం వెళ్ళారు. ఆ సమయంలో రాజ షిత్రి రకరకాల షిమ్వాల్పు పొగ్ర చేసి ఒక చక్కని దండ కట్టింది. కుటీరం పిక్కనే గంగ ఒడ్డున ఒకగ్పు న్న మామిడిచెట్టు వుంది. మగధ రాజ షిత్రి ఆ చెట్టెక్కి కొమ్మల్లో కూర్చుని తను కట్టినషిమ్వాల దండన్పు అక్కడి న్పు ండి నీటిలో పిడవేసి, వేడ్పు క చూస్తున్నది.



ఆ షిమ్వాలదండ తేలి అడ్పు తూ పొయ్పు పొయ్పు , స్నానం చేస్తున్న చిన్న కళింగ్పు తలకు తాకింది. వెంటనే అతడ్పు దానిని తీసి చూసి, ''ఎంత చక్కటి షి లదండ! ఎన్ని రకాల షిమ్వాల్పు ! దీనిని ఇంత ఇంషిగా సొంషిగా కూర్చినామె అషిరూపమైన అందకత్తె అయ్యి మా ట్పు ంది. ఈ వ్పు హారణ్యంలో ఇటు వంటి ష్పు ందరికి షినియే వ్పు టో?'' అని ఆలోచిం చాడ్పు . దండ కట్టిన సుందరిని వెతకాలని అతని వ్పు నస్పు ఉరకల్పు వేయ్పు సాగింది.

ఈ సంకల్పంతో కళింగ్పు అరణ్యవ్పూ ర్గాన వెళుతూవుండగా, ఒక దిక్కు న్పు ండి వీన్పు ల వింద్పు చేసు తీయ్పు ని కంఠస్వరం వినవచ్చింది. అట్టె నిలబడి అట్పు ఇట్పు చూ డగా, వూ వ్పు డి చెట్పు కొవ్పు మల్లో కూర్చొని పాడ్పు త్పు న్న ష్పు ందరి అతడికి కనిపించింది. ఆ య్పు వతిని చూసి, కళింగ్పు పిరవశ్పు డైఆవె తో కుశల ప్రిశ్నల్పు

ప్రారంభించాడు. చివరకు, ఆమె ను తన భార్యగా చేసు కోవాలనే ఉద్దేశం వెల్లడించాడు. అందుకామె, "మీరు ఋషిసంతతికి చెందిన వారు, నేను క్షత్రియ కులం!" అన్నది.

వెంటనే కళింగ, "నేనూ క్షత్రియుణ్ణే," అంటూ తన గుట్టు మట్టులన్నీ విప్పి చెప్పాడు. అప్పుడు రాజకుమారి తన పరిస్థితులు కూడా దాపరికం లేకుండా చెప్పివేసింది.

ఇద్దరూ కలిసి ఆమె తండ్రివద్దకు వెళ్ళగానే, సంగతి సందర్భాలు తెలుసు కుని, "ఇతడే అమ్మాయి కి తగిన వరుడు," అని మగధరాజు నిశ్చయించాడు.

చిన్న కళింగ కూ, మగధ రాజకుమారి కీ వివాహం జరిగింది. కొద్ది కాలానికే వారికి ఒక కుమారుడు కలిగాడు. గొప్ప లక్షణాలతో ప్రకాశించే ఆ బిడ్డడికి, విజయ కళింగ అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచు కుంటున్నారు.

కొన్నాళ్ళు గడిచిన తరవాత ఒక రోజున, చిన్న కళింగ జాతకాలు తీసి, లెక్కవేసి గ్రహ కూటాలు ఎలా ఉన్నదీ చూశాడు. అప్పటికి తన అన్న ఐన పెద్ద కళింగ ఆయువు మూడి పోతున్నదని లెక్కలవల్ల తేలింది.

అప్పుడు కళింగ కొడుకును చేర బిలిచి, "కుమారా! నీ మహాజీవితం గడప వలసింది ఈ అడవులలో కాదు. నా అన్న పెద్ద కళింగ దాంతిపుర ప్రభువు. ఆ రాజ్యానికి వారసుడవు నీవే! కనుక, వెంటనే వెళ్ళి ఆ సింహాసనం అధిష్ఠించు," అని చెప్పి, వృద్ధమంత్రిని గురించి చెప్పి, పూర్తి నమ్మకముగా ఆనవాలిచ్చి దీవించి పంపాడు.


తల్లిదండ్రుల వద్దా, తాతా అమ్మమ్మల వద్దా సెలవు తీసుకున్న విజయ కళింగ దాంతిపురం చేరుకుని, వృద్ధమంత్రిని దర్శించి, తాను ఫలానా అని చెప్పాడు.

అప్పటికి, చిన్న కళింగ అంచనా ప్రకారమే అతని అన్న కాలం చేశాడు; దాంతిపురం అరాచకస్థితిలో ఉన్నది.

ఒక మహాసభ ఏర్పాటు చేసి, వృద్ధమంత్రి చిన్నవాడైన విజయ కళింగ పుట్టుపూర్వోత్తరాలు వెల్లడించేసరికి, సభికులందరూ ఆశ్చర్య భరితులై జేజేలు పలికారు.

వృద్ధమంత్రి అయిన బోధిసత్వుడి సలహాలు పాటిస్తూ, విజయ కళింగ చక్కగా రాజ్యం పరిపాలించి, పేద్దలాబుర్ర నిలబెట్టాడు.





రామాయణం


తండ్రిని ఆ స్థితిలో చూడగానే రాముడికి పామును తొక్కినట్టుగా భయం కలిగింది. అతను కళవళపడి కైకేయితో, "అమ్మా, నా వల్ల ఏదైనా తప్పు జరిగిందా? తండ్రిగారు ఇలా కలవరపడటానికి కారణమేమిటి? ఆయనను ఇలా ఎన్నడూ చూడలేదు. నాకెంతో ఆందోళనగా ఉన్నది," అన్నాడు.

కైకేయి కొంచెంకూడా బిడియం లేకుండా, "రాజుగారికి కోపమూ లేదు, తాపమూ లేదు. ఆయనకు ఒక కోరిక ఉన్నది. అది నీకు చెప్పటానికి జంకుతున్నాడు. ఒకప్పుడీయనగారు నాకు ఒక వరమిస్తానన్నాడు. ఎందుకన్నానా అని ఇప్పుడు చెప్పరాని బాధతో కుళ్ళుతున్నాడు. ధర్మం జరగటం ప్రధానం కద. నీ తండ్రి ఆడినమాట తప్పకుండా చూసేభారం నీ మీద ఉన్నది. మంచో, చెడో ఆయన కోరిక తీర్చుతానని నీవు ముందు నాకు మాట ఇస్తే అసలు సంగతి చెబుతాను. ఆ సంగతి ఆయన నోటంట రాదు, అందుచేత నేనే చెప్పాలి మరి," అన్నది.

"అదేమిటమ్మా? నన్నలా శంకించవచ్చా? నా గురించి నీకు తెలియనిదేమున్నది? నాయనగారు కోరితే నిప్పులో దూకనా? ఆయన కోరిక ఏమిటో చెప్పు, తప్పక చేస్తాను. నేను ఆడితప్పను," అన్నాడు రాముడు.

కైక రాముడితో దేవాసుర యుద్ధం నాటి విషయాలుచెప్పి, ఆయన ఆ సమయంలో ఇస్తానన్న వరం ప్రకారం రాముడు పద్నాలుగేళ్ళు అరణ్యవాసానికి పోవలసి ఉంటుందని చెప్పింది.

"ఈ పట్టాభిషేక యత్నం వృథాపోదులే. భరతుడు పట్టాభిషేకం చేసుకుని భూమిని నాలుగు చెరగులూ పాలిస్తాడు. నీవు నారబట్టలూ, జడలూ ధరించి పద్నాలుగేళ్ళ



అరణ్యవాసిం వెళ్ళినట్టయ్యు తే నీ తండ్రికి ఆడి తప్పాడన్న అపిఖ్యాతి చు ట్టుకోకుండా పొతు ంది,'' అన్నదామె.

ఇంత దారుణమైనమాట, ఇంత పిరు షింగా చెవిని పడినప్పుడు మరొకడైతే ఎంతో కలవరపిడి, వు ధనపిడి, కైకేయ్యు మొ హిం చూ డడానికి కూడా సీగ్గపిడి ఉండు ను . కాని రావు డటు వంటి వికారలేవీ లేకుండా, ''అవ్మూ, అలాగే కాని, నేను నారబట్టలు కట్టి అరణ్యానికి పోతాను. భరతుడి కోసం వెంటనే కబు రు పింపిండి. తండ్రిగారి ప్రితిజ్ఞా, నీ కోరికా ఇదే అయ్యు నప్పుడు నేను భరతు డికి రాజ్యం ఇవ్వనంటానా? భరతు డికి పిట్టంకట్ట నిశ్చయ్యు ంచానని తండ్రిగారు నాతో అనకపోవ టవే నన్ను బాధిస్తున్నది,'' అన్నాడు .

ఈ వూ టలకు కైకేయ్యు సింతోషించి, ''వు రేం లేదు లే. అయి నవూ ట దక్కిస్తావో, దక్కించవో అనే జంకుచేతనే అయి న నీతో ఈ సింగతి చెప్పలేదు. నువ్వు మాత్రం జాగు చేయ్ క అడవికి బయలుదేరు. నీవు వెళ్ళే దాకా వీ తండ్రిగారు స్నాన భోజనాదు లు చెయ్యడు,'' అన్నది.

కైకేయి అన్న ఈ వూ టలకు దశరథు డు లోలోపిల కువి లివూ ర్చపొయూ డు . రావు డాయ నను వె ల్లగా లేవదీసీ కూచోబెట్టి కైకేయితో, ''అవ్మూ, నాకు లోపిల నిజంగా రాజ్యకాంక్ష, ధనకాంక్ష లేమూనే నింకేమైనా చేయు వలసీనది ఉంటే చెప్పు. నీవు రాజు గారిని కోరినవరాలు చాలా అల్పమైనవి. నీవు నిజంగా కొండను తవ్వి ఎలు కను పిట్టుకు న్నావు'' అన్నాడు .

దశరథు డు బావురు వు ని ఏడ్చి స్పి హితప్పి పిడిపొయూ డు . రాముడు తండ్రికీ, కైకేయికీ ప్రిదక్షిణ నవు స్కారంచేసీ అంతఃపురం నుంచి బయ్యు టికివచ్చి తన చెలికాళ్ళ కేసిచూసి, పిట్టాభిషేక సింబారాలకు ప్రిదక్షిణం చేసీ బయు లు దేరాడు . లక్ష్మణు డు అపిరాని దు ఃఖంతోనూ , ఆగ్రహంతోనూ పేను గు లా డు తూ అన్నను వెంబడించాడు.

రావు డు రథమెక్కలేదు. ఛత్రచామరాలు నిషేధించాడు . సిర్వసింగ పిరిత్యాగం చేసీన యోగియొక్క వు నస్థితి తెచ్చి పేట్టుకుని, ఈ దు ర్వార్త చెప్పటానికి కౌసల్య వు ందిరానికి బయు లు దేరాడు . కొంత దూరం వెళ్ళగానే దశరథు డి అంతఃపుర స్త్రీలు గొల్లు న ఏడవటం వినపిడింది.

రావు లక్ష్మణు లు కౌసల్యానగరు కు వచ్చే సిరికి అక్కడ ఎవరికీ జరగబోయే ది తెలి


యుడు. రాముడు మొదటి ప్రాకార ద్వారం నుంచి లోపలికి పోతూంటే, అక్కడ ఉండిన ఒక వృద్ధుడూ, మరికొందరూ లేచి నిలబడి విజయ ధ్వానాలు చేశారు. రెండవ ప్రాకారం వద్ద ఉండే వృద్ధ బ్రాహ్మణులను నమస్కరించి, రాముడు మూడో ప్రాకారం చేరాడు.

అక్కడి కావలివాళ్ళంతా స్త్రీలు. రామలక్ష్మణులను చూడగానే వారిలో కొందరు కౌసల్యతో రామలక్ష్మణుల రాక చెప్పటానికి పరిగెత్తారు. మిగిలినవాళ్ళు, "మహారాజుకు జయం కలగాలి!" అని అన్నారు.

రాముడు వచ్చేసరికి కౌసల్య అగ్నిలో హోమం చేస్తున్నది. ఆమె రాముడికెదురు వచ్చి, కౌగలించుకుని, శిరస్సు ముద్దు పెట్టుకుని, "నాయనా, భోజనం చేద్దువుగాని పద!" అన్నది.


తల్లికి ఈ విషాదవార్త ఎలా తెలపాలో తెలియక తికమకపడుతూ రాముడు, "అమ్మా, నీకింకా తెలియదులాగుంది. అంతా తారుమారైపోయింది. నేను పద్నాలుగేళ్ళు మునిలాగా, కందమూల ఫలాలు తింటూ దండకారణ్యంలో ఉండబోతున్నాను. నేను కూచునేది సింహాసనం మీద కాదు, దర్భల చాప మీద. నాన్నగారు భరతుడికి పట్టంగట్టబోతున్నారు," అన్నాడు.

ఈ మాట విని కౌసల్య మొదలు నరికిన అరటిచెట్టులాగా పడిపోయి నేలపై దుఃఖంతో పొర్లింది. రాముడామెను లేవదీసి కూచోబెట్టి దుమ్మంతా దులిపాడు. కౌసల్య రాముడితో, "నాయనా, నా జన్మకు సుఖంలేదు కాబోలు. నిన్ను కని ఈ బాధ భరించేకన్న గొడ్రాలు గానే



ఉండిపోయినట్టయితే, పిల్లలు లేరన్న చింత ఒక్కటే బాధించేది. ఎన్నడూ నేను సుఖపడి ఎరగను; నీవు రాజువైతే సుఖపడదామనుకుంటున్నాను. కావటానికి నేను రాజుగారి పెద్ద భార్యనే కాని, సవతుల చేత పడరాని మాటలన్నీ పడ్డాను. ఏమంటే నా భర్తకు నేనంటే లక్ష్యంలేదు, నాకు స్వాతంత్ర్యమూ లేదు. ఇక నేను కైకేయి పరిచారికలకంటే హీనంగా బతకాలి. నీవు పుట్టిన ఈ పదిహేడేళ్ళూ నీ వెప్పుడు రాజువవుతావా అని ఎదురు చూస్తూ వచ్చాను. ఆ ఆశ కూడా పోయింది. నాకు చావొచ్చినా బాగుండును, కాని అది కావాలన్నప్పుడు రాదు. నాయనా, నేను కూడా నీ వెంటనే అడవులకు వస్తాను," అన్నది.

కౌసల్య మాటలు వింటుంటే లక్ష్మణుడికి ఒక ఆలోచన వచ్చింది. అతడు కౌసల్యతో,



''అవ్మూ, ఆ కైకేయి మాట విని అన్న అడవికి పోవటం నాకు సివ్యంగా కనపిడలేదు . రాజు వు సిలివాడు , ఆయు న వు నసు దు ర్బల మైనది. ఆయు న అన్యాయు మైన పని చెయ్య వు ంటే కొడుకులమైన మేము చేయాలని ఎక్కడ ఉంది?'' అని, రావు డితో, ''అన్నా, రాజు నిన్ను అడవికి పోవు ్మన్నవూ ట అందరికీ తెలియు క వు ందే వు నం వు న శౌర్యంతో రాజ్యాన్ని వశపిరు చు కుందాం. నేను విల్లు పిట్టి వు నని నిరోధించే వాళ్ళందరినీ చంపిూ తాను . వు న తండ్రి కూడా వు నకు పిగవాడే అర్ను నాడు . పుప్రొ భారు కారణంగా న్యాయు ం తప్పి ప్రివర్తిస్తున్నాడు . వూ అందరిలోనూ పేద్దవాడమూఈ రాజ్యం నీది? రాజు వూ త్రం దీన్ని వు రొకరికి ఎలా ఇస్తాడు ? నీవేవు అపిచారం చేశావని నిన్ను అడవులకు పింపిుతాడు ? నిన్ను అడవులకు పిరాటంత శక్తివు ంతు డా ఈ రాజు? ఇదు గో నా విల్లు! నేను యు ద్ధానికి సిద్ధంగా ఉన్నాను ,'' అన్నాడు పిట్టరాని ఆవేశంతో.

కౌసిల్య రావు డితో, ''నాయు నా, లక్ష్మ ణు డు చెప్పినట్టు చెయ్యి. అందులో ఎలాంటి తప్పి ు లేదు . నీమానీ తండ్రి వూ టే వినాలని ఏవు న్నది? నేను తల్లిని కానా? నీమాఅడమూ పోలు కావటానికి నేను ఒప్పను . ఒకవేళ వెళ్ళావో ఉపివాసాలు చేసి ప్రాణాలు విడు స్తాను . ఆ పాపిం నీకు చు ట్టు కుంటు ంది,'' అన్నది.

రావు డు తల్లితో, ''నేను నాన్నగారి వూ ట అబద్ధం చేయు లేను , జవదాటలేను . పితృ వాక్యం పాలించటానికి ఎందరో ఎన్నెన్నో కార్యాలు చేశారు . కండు డు అనే వు ని గోవధ చేశాడు . పిరశు రావు డు కన్న తల్లినే చంపాడు . వూ మూల పురుషుడైన సగరుడి కొడుకులు తండ్రి ఆజ్ఞపైపాతాళానికి పోయి , అరవైవేల వు ందీ ఒక్కసారిగా వు రణించారు . అవ్మూ, నేను నిన్ను ధిక్కరించటానికి అరణ్యానికి పోతు న్నానా?'' అని, లక్ష్మణు డితో, ''లక్ష్మణా, నీకు నాపైగలాభివూ , నీ పొరు షివూ నేనెర గనా? అన్నిటికన్నా ధర్మం గొప్పది. దానిని వు నం నిలబెట్టాలి. అందు చేత నా బు ద్ధినను సిరించే నీమాకూడా ఆలోచించు ,'' అన్నాడు గంభీరంగా.

తల్లిని సివూ ధాన పిరచటానికి రావు డు ఎన్నో ధర్మాలు చెప్పాడు. కౌసల్య వృద్ధుడైన భర్తను విడిచి తన వెంట రావటం భావ్యం కాదన్నాడు . అతను లక్ష్మణు డితో కూడా, ''ఇది దైవ నిర్ణయు ం. కాకపోతే, నే నంటే అంత

గ్రువు గా ఉండే కైకేయి నన్ను అడవులకు పోవ్మంటు ందా? పిట్టాభిషేకం నిలిచి పొల్పు ం దంటే నీ కింత బాధగా ఉన్నదే, పిట్టాభిషేకం జర్చు గ్రు తు న్నదని తెలిసి ఆమె ఎంత బాధ పిడిందో? నేన్ర ఇంతవరకు తండ్రిగారి వు నసుృ గాని, ఆవు వు నసుృ గాని నొప్పించినట్ళు నాకు జ్ఞాపికం లేదు . ఇప్పిడాపిని చేయ్రు లేను ,'' అన్నాడు

రావ్రు ఖ్రు తండ్రి ఆజ్ఞ పాలించటానికి గాను అడవికి వెళ్ళే దృఢనిశ్చయం చేసుకు న్నాడని గ్రహించి, కౌసెల్య అతని ేవు ం కోసం బ్రాహ్మణు లచేత హోవు ం చేల్పు ంచి, ఆశీర్వ దించి పింపింది.

రావ్రు ఖ్రు సీతయొక్క అంతఃపురానికి వెళ్ళాడు. అతనికి సెతను చూ డగానే కన్నీర్రు ఆగలేదు . పిట్టాభిషేకం చేప్పి కునే ఉత్సాహిం లేకపోగా, తల వంచి కన్నీర్రు కార్చుతూ, వెంట ఎవర్రూ లేకుండా వచ్చే భర్తను చూ సీ సెత కూడా కంపించింది. ఆవు అతని దిగ్రు ల్రు కు కారణవు డిగింది.

జరిగినదంతా చెప్పి రావ్రు డావ్రు తో, ''అన్రు కున్నవి జరిగి తీరాలనీ, అను కోనివి జరగ కూడదనీ చెప్పలేముకదా? విధినిర్ణయాను సారం ఏది జరిగినా ధర్మాన్ని వీడకూడదు . నేను అడవుల నుంచి తిరిగి వచ్చేవరకూ నీమా భరతు డి వద్ద ఉండి అతను చెప్పినట్ళు నడ చు కో. అతని ఎదట నన్నెప్పుడూ పొగడకు. బంధు త్వం తప్పొస్తు, భరతు ఖ్రు నిన్ను పోషించ వలసిన కారణం వు రొకటి లేదు . అందు చేత నీమాఅతను సింతోషించేట్లు వు సిలు కో. వ ధ్ధ



లైన నా తల్లిదండ్రులను కనిపెట్టి ఉంటు," అని చెప్పాడు.

ఈ మాటలు విని సీత, ప్రణయంతో కూడిన కోపంతో, "ఇవేం మాటలు? నన్ను తేలికజేసి పరాచకాలాడుతున్నావా? ఆడదానికి భర్తే కదా గతి! నిన్ను వనవాసం వెళ్ళమంటే నన్ను వెళ్ళమన్నట్టు కాదా? నీవు అడవిలో సంచరించటమే జరిగితే, ముళ్ళన్నీ నా కాళ్ళతో తొక్కి నీకు దారి చేస్తూ నేను ముందు నడవనా? నీ వంటి పరాక్రమవంతుడి వెంట ఉండగా నాకు అరణ్యభయం ఉండబోదు. అడవిలోని వారందరినీ కాపాడగల వాడివి నన్ను కాపాడలేకపోమా? అడవిలో నేను, అది కావాలి, ఇది కావాలి అని అడగబోను. నీవు లక్ష చెప్పినా సరే నా మనసు మారదు," అన్నది.

సీత తన వెంట అడవులకు వచ్చి కష్టాలు పడటం రాముడికి కొంచెం కూడా ఇష్టం లేదు. ఆ కష్టాలను వివరించి చెప్పాడు. కాని సీత వాటిని లక్ష్యపెట్టలేదు. "నిన్ను చూసి సాముద్రికవేత్తలు వనవాసయోగం ఉన్నదని చెప్పినట్టే, నన్ను చూసి కూడా జ్యోతిష్కులు నాకు వనవాసయోగం ఉన్నదని చెప్పారు. అందుచేత నేను నీ వెంట అరణ్యానికి వచ్చి తీరుతాను," అన్నది.

అప్పటికీ రాముడు ఆమెను తీసుకుపోవటానికి సమ్మతించలేదు. సీతకు కోపమూ, దుఃఖమూ ముంచుకు వచ్చాయి. "అయ్యో, మా నాన్న జనక మహారాజు, ఈ సంగతి తెలిస్తే ఏమనుకుంటాడు? నేనేం తప్పు చేశానని నన్ను విడిచిపెట్టి పోవాలనుకుంటున్నావు? నీవు తప్ప నాకు వేరే దిక్కు లేదు కదా! నేను నిన్ను విడిచిపెట్టి వంశానికి కళంకం తెచ్చుకు రావాలా? నీవున్న చోటే నాకు స్వర్గమని చెప్పానే!" అంటూ భోరున ఏడ్చింది.

రాముడామెను రెండు చేతులా దగ్గరికి తీసుకుని, సముదాయించి, తన వెంట తీసుకుపోతానని మాట ఇస్తూ, "వనవాసానికి సిద్ధంకా! నీ వద్ద ఉన్నదంతా దానం చేసెయ్యి. నీ వస్త్రసామగ్రి యావత్తూ ముందు పనివాళ్ళకిచ్చి, మిగిలినది బ్రాహ్మణులకియ్యి. సన్యాసులకు భోజనం పెట్టించు, బిచ్చగాళ్ళకు దానాలు చెయ్యి," అన్నాడు ఎంతో ఆప్యాయంగా. సీత పరమానందంతో వెంటనే ఆ పనులన్నీ సాగించింది.





చెప్పుకుంటే దేవుడు

ఒకప్పుడు విదర్భదేశంలో పూర్ణచంద్రుడు అనే పేరుమోసిన ఐంద్రజాలికుడు ఉండేవాడు. ఆయన రాజులనూ, మహారాజులనూ మెప్పించి, బిరుదులు పొంది, అంతులేని ధనం సంపాదించాడు. అయితే, ఆయన దానకర్ణుడిలాటివాడు కావటంచేత ఆయన సంపాదనలో చాలా భాగం ఆయన చేతి మీదుగానే ఖర్చు అయిపోయింది.

పూర్ణచంద్రుడి కొడుకు జితేంద్రుడు ఇంద్రజాల విద్యలో తండ్రిని మించినవాడు. కాని అతని కాలంలో ఇంద్రజాల విద్యకు ఆదరం తగ్గిపోయింది. రాబడి సన్నగిల్లినా, జితేంద్రుడు తండ్రిలాగే దానధర్మాలు చేసి దరిద్రం వాత పడ్డాడు.

జితేంద్రుడికి ఇద్దరు కొడుకులు. తన కొడుకులకిద్దరికీ అతను ఇంద్రజాల విద్యలు నేర్పాడు. అది కులవిద్య కావటం చేతనూ, మునుపటిలా తిరిగి ఇంద్రజాల విద్యకు ఆదరణ పెరగవచ్చునన్న ఆశ ఉండటం చేతనూ, అతను తన కొడుకులకు ఇతర విద్యలేవీ చెప్పించలేదు.

జితేంద్రుడి పెద్ద కొడుకు రాముడు విరివిగా డబ్బు ఖర్చు పెట్టే మనిషి. చిన్నతనంలో తండ్రి వాడికి అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చేవాడు. పరిస్థితులు మారిన సంగతి వాడి బుర్రకు ఎక్కలేదు. అందుచేత, అడిగినప్పుడు తండ్రి డబ్బులివ్వకపోతే, ఇంట్లోనే దొంగతనాలు చెయ్యసాగాడు. ఇది తెలియగానే జితేంద్రుడు, పట్టరాని ఆగ్రహం వచ్చి, రాముణ్ణి చావగొట్టాడు. రాముడు ఆరోజే అలిగి ఎటో పారిపోయాడు. తిరిగి ఇంటికి రానేలేదు.

కోపంతో కొట్టినా, రాముడంటే వాడి తల్లిదండ్రులకు అమితమైన ప్రేమ. వాడు వెళ్ళిపోయాక వాళ్ళిద్దరూ వాడి కోసం బెంగపడి, మంచంపట్టి, కొద్ది కాలంలోనే చచ్చిపోయారు. దాంతో, జితేంద్రుడి రెండో కొడుకు చంద్రుడు ఒంటరివాడై, వీధిపాలయ్యాడు.



చంద్రుడు మనోనిబ్బరం కలవాడు. వాడు ఊళ్ళవెంట తిరిగి, వీధుల్లో గారడీలు చేస్తూ, తన గారడీలు చూసినవాళ్ళు ఇచ్చే చిల్లర డబ్బులతో పొట్టపోసుకుంటూ, ఆ సంపాదనతోనే తృప్తిపడి, కాలక్షేపం చేస్తున్నాడు.

ఒకనాడు చంద్రుడు ఒక వీధిలో గారడీ చెయ్యనారంభించాడు. అది చూడటానికి చాలామంది పిల్లలు చేరారు. వాళ్ళనుంచి డబ్బులు రావని తెలిసీకూడా చంద్రుడు తన ఇంద్రజాలంతో వాళ్ళను ఆనందింపజేస్తున్నాడు. ఇంతలో, పక్కనున్న ఇంటి నుంచి ఒక పిల్లవాడి ఏడుపు గట్టిగా వినిపించింది. చంద్రుడు తన గారడీ ఆపి, ఆ ఇంట్లోకి వెళ్ళి చూస్తే, ఒక ఇల్లాలు తన నాలుగేళ్ళ కొడుకును పట్టుకుని చావగొట్టేస్తున్నది.

ఆ పిల్లవాడి తండ్రికి పెద్ద జబ్బుచేస్తే, ఆమె దేముడికి మొక్కుకున్నదట. జబ్బు తగ్గిపోతే, వారం రోజులపాటు ఇంటిల్లిపాదీ మధ్యాన్నం దాకా ఉపవాసం ఉండి, దేముడి దర్శనం చేసుకుని, తరవాత భోజనం చేస్తామని ఆమె మొక్కుకున్నది. దేముడి అనుగ్రహం వల్ల జబ్బు నయమయింది. ఎలాగో ఆరు రోజులు గడిచాయి. ఇవాళ కుర్రవాణ్ణి మధ్యాన్నం దాకా ఆపడం కష్టమైపోతున్నది. వాడు ఆకలో అని ఏడుస్తున్నాడు. ఆమె దేవుడి దర్శనానికి వెళ్ళవలసి ఉన్నది. మంచిగా చెబితే వాడు వినడం లేదని, ఆమె వాణ్ణి దండిస్తున్నది.

పిల్లవాణ్ణి ఆకలితో మాడ్చటమే గాక, వాణ్ణి కొట్టడం అన్యాయమని చంద్రుడికి అనిపించింది. వాడు ఆమెతో వినయంగా, "అమ్మా, చిన్నపిల్లలలో దేముడున్నాడంటారు. ఈ పసిపిల్లవాడిలో దేముణ్ణి చూడలేని మీరు ఏ దేముణ్ణి చూడబోతున్నారో నాకు తెలియడం లేదు," అన్నాడు.

ఆమె ఈసడింపుగా, "అందుకే నీ బ్రతుకు ఇలా ఉంది! వీడిలో నిజంగా నీకు దేముడు కనిపిస్తే వీణ్ణి కాస్త కనిపెట్టి ఉండు. నేను దేముడి దర్శనం చేసుకుని వచ్చి, నీక్కూడా భోజనం పెడతాను," అన్నది.

చంద్రుడు సరేనని, చిన్నపిల్లవాణ్ణి మాయమాటలతోనూ, చిన్న చిన్న గారడీ విద్యలతోనూ మురిపించగలిగాడు. ఆమె కొంతసేపటికి తిరిగి వచ్చి, చంద్రుణ్ణి మెచ్చుకుని, వాడికి కూడా భోజనం పెట్టింది.


భోజనమయ్యాక చంద్రుడు ఆమెతో, "అమ్మా, కన్న కొడుకుకంటె ఎక్కువ అని మీరు అనుకునే దేముడు ఎక్కడ ఉన్నాడు? నాకూ చూడాలని ఉన్నది," అన్నాడు.

ఆమె నవ్వి, "దేవుడంటే మామూలు దేవుడు అనుకున్నావా? ప్రత్యక్షదైవం! నీతో మాట్లాడతాడు! నీ ప్రశ్నలకు సమాధానాలిస్తాడు! నిన్ను చల్లగా చూసి నీ బాధలన్నీ పోగొడతాడు!" అన్నది.

చంద్రుడి కుతూహలం మరింత ఎక్కువ అయింది. అతను ఆమె చెప్పిన చోటికి వెళ్ళాడు. అందరూ మౌనంగా కూర్చుని ఉన్నారు. ఒక ఎత్తయిన ఆసనం మీద గడ్డమూ, మీసాలూ పెట్టుకుని సాధువులా కనబడే ఆయన కూర్చుని ఉన్నాడు. మంచిగా ఉండమని ఆయన ప్రజలకు ఉపదేశం చేస్తున్నాడు; ఆపదలున్న వారిని తన వద్దకు రమ్మనీ, ప్రజల కష్టాలు తొలగించడానికే తాను ఈ అవతారం ఎత్తాననీ చెబుతున్నాడు. మధ్య మధ్య ఆయన గాలిలో నుంచి విభూతి సృష్టించి, మనుషుల మీద విసురుతున్నాడు; గాలిలో తేలి కొద్ది క్షణాలపాటు ఉంటున్నాడు. ఆయన ఇలా రకరకాల మహిమలు ప్రదర్శిస్తుంటే, భక్తులందరూ, "బాబా పరమాత్మా!" అంటూ హాహాకారాలు చేస్తున్నారు.

చంద్రుడికి ఇదంతా వింతగా కనబడింది. ఆ సాధుబాబా ప్రదర్శించిన విద్యలన్నీ తనకూ వచ్చును. కాని తాను మామూలు గారడీవాడుగానే ఉండిపోయాడు; ఈ సాధుబాబా దేవుడైపోయాడు. ఈ రహస్యమేమిటో తెలుసుకోవాలని, చంద్రుడు ఆ రోజల్లా వేచిఉండి, అర్ధరాత్రి సమయంలో ఆ సాధుబాబాను ఏకాంతంగా కలుసుకున్నాడు.

"ఎవరు నువ్వు?" అన్నాడు సాధుబాబా చంద్రుణ్ణి చూసి.



"నేనొక ఇంద్రజాలికుణ్ణి. మీ ప్రదర్శనలు చూశాను. వాటిని ప్రజలు మహిమలుగా కొనియాడుతున్నారు. అవే ప్రదర్శనలు నేను ఇస్తుంటే, తిండికి డబ్బులు దొరకటం కూడా కష్టంగా ఉన్నది. ప్రజలు మిమ్మల్ని దేవుడంటున్నారు. ఈ రహస్యం తెలుసుకుందామని వచ్చాను," అన్నాడు చంద్రుడు. అతను ఆరోజు తన అనుభవం కూడా సాధుబాబాకు చెప్పాడు.

"ఇందులో రహస్యమేమీ లేదు. నేను దేవుడి అవతారాన్ని. నాకు సహజంగా ఉన్న శక్తులను నువ్వు కష్టపడి విద్యగా నేర్చుకున్నావు. నీకు పరికరాలు అవసరం, నాకు అవసరం లేదు," అన్నాడు సాధుబాబా.

"అలాగా! అయితే నేను నా వేలు తెగకోసుకుంటాను. దాన్ని మీరు మళ్ళీ అతికించగలరా?" అని చంద్రుడు అడిగాడు.

అలాగేనన్నాడు సాధు మహేంద్రనేచంద్రుడు తనవేలును చిన్న బాకుతో కోసుకున్నాడు. రక్తం ఎర్రగా ప్రవహించింది. సాధు మహాతెగిన వేలును యథాస్థానంలో ఉంచి, ఏదో మంత్రం చదివాడు. రక్తం మాయమై వేలు మామూలుగా అయింది.

''అసంభవం! ఈ విద్య మా కుటుంబం వాళ్ళకు తప్ప ఇంకెవరికీ తెలియదు,'' అని చంద్రుడు గొణిగాడు.


సాధు మహలిక్కిపడి, ''నువ్వు చంద్రుడు కాదూ?'' అన్నాడు.


''అవును, మీకెలా తెలుసు?'' అన్నాడు చంద్రుడు.

''నేను నీ అన్నను, రాముణ్ణి,'' అన్నాడు సాధు మహేంద్రుడికేసి ఆప్యాయంగా చూస్తూ. చంద్రుడు తెల్లబోయాడు. అతని నోట మాట రాలేదు.


సాధు మహేంద్రుడితో మళ్ళీ ఇలా అన్నాడు: ''నీ ప్రశ్నకు ఇప్పుడు సరి అయిన సమాధానం చెబుతాను. ఈ ప్రపంచంలో అంతా మాయ. నువ్వు ఒక చిన్న పిల్లవాడికి నీ ఇంద్రజాలంతో ఆకలి జ్ఞాపకం రాకుండా చేశావు. ఆ చిన్న పిల్లవాడు నీలో దేవుణ్ణి చూశాడు. అయితే, పెద్దవాళ్ళ విషయంలో అలా కాదు. నేను దేవుడినని చెప్పి ఇంద్రజాలం చేసి దేవుడినయ్యాను. నువ్వు గారడీవాడినని చెప్పి ఇంద్రజాలం చేస్తే గారడీవాడు గానే ఉండిపోయావు. ప్రజలు నీ ఇంద్రజాలమూ, నా ఇంద్రజాలమూ కూడా చూస్తున్నారు. కాని వాళ్ళకు అనుమానం రాదు. ప్రపంచంలో హాయిగా బతకాలంటే విద్య ఉంటే చాలదు. మాటలు చెప్పి, మోసం చెయ్యడం నేర్చినప్పుడే నీ విద్య రాణిస్తుంది. అదే నేను చేసినది. దేవుడినని అబద్ధమాడటం నా బ్రతుకు తెరువు. ప్రజలు మూర్ఖులుగా ఉన్నంత కాలమూ నాకు ఏ లోటూ లేదు. నీ సందేహం తీరింది కద! ఇక వెళ్ళిరా.''

చంద్రుడు వెళ్ళిపోయాడు. ఆ తరవాత అతను ఏమయ్యాడో ఎవరికీ తెలీదు. కాని విదర్భదేశంలో తూర్పువైపు ఒక మారుమూల గ్రామంలో దేవుడు అవతరించాడనీ, ఆయన ఎన్నో మహిమలు ప్రదర్శిస్తున్నాడనీ, ప్రజలు తండోపతండాలుగా చూడటానికి వెళ్ళడం ఆరంభమయింది.




7
చిత్రాలు: గాంధి అయ్య
అజేయుడు గరుడుడు!
చంద్రపురి సరిహద్దు గ్రామాలనుంచి యువకులు కనిపించకుండా పోతున్నారని వీరబాహు ఆదిత్యుడికి తెలియజేశాడు. అక్కడ కొండగుహలో, నాయంకోలుతూ ఏతమిత్రుడు వజ్రపురి రాజు విక్రమసింహుడికి కబురు చేశానని నరేంద్రదేవుడు-రవీంద్రదేవుడికీ, భూతవైద్యుడికీ చెప్పాడు. వజ్రపురి ప్రధానమంత్రి నరేంద్రదేవుణ్ణి చూడడానికి వచ్చాడు.



రవీంద్రదేవుడు వజ్రపురి ప్రధాన మంత్రిని చూశాడు.
తమ రాజుగారి దూతగా ఆయన ఇక్కడికి వచ్చాడు.
విక్రమసింహుడికి మీ తండ్రిగారి సందేశం అందింది. ఆయన చంద్రపురి పట్టాభిషేకోత్సవానికి బయలుదేరే ముందు, నన్నిక్కడికి పంపారు.
మీరు రావడం చాలా సంతోషకరం. అది మా తండ్రికెంతో గౌరవప్రదం. అయినా....


...మేము తమకు రాజప్రాసాదంలో కాకుండా, ఈ కొండ గుహలో స్వాగతం పలకడం బాధాకరంగా ఉంది.



నాయనా, నీకది బాధాకరంగా ఉండవచ్చు. అయితే, త్వరలోనే ఈ స్థితి మారిపోగలదని దృఢంగా భావిస్తున్నాను.
అసలు చంద్రపురిలో ఏం జరిగిందో మాకు తెలియదు. మా రాజు మీకు తప్పక సాయం చేయగలడు.


నాకు జ్ఞానదృష్టి ఉంది. విక్రమసింహుడు ఇరుగుపొరుగు రాజ్యాలను జయించి చక్రవర్తి కాగలడు. రవీంద్రా, నువ్వు మొదట చంద్రపురిని కలుపుకోవడానికి వారికి సాయపడాలి.



మార్పులు తప్పక వచ్చి తీరుతాయి. నీ శరీరంలో కూడా మార్పులు రాగలవని అనుకుంటున్నట్టు చెప్పావుకదా? నేను తిరిగి వెళ్ళగానే మా రాజుగారితో మాట్లాడుతాను.
ఆయన మాకు సహాయపడగలడనడంలో నాకెలాంటి సందేహమూ లేదు.
ఆ శుభతరుణం కోసం ఎదురు చూస్తుంటాం!


అక్కడ చంద్రపురిలో ఆదిత్యుడు-అరుణల వివాహం, ఆ తరవాత జరుగనున్న పట్టాభిషేకం కోసం సన్నాహాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఆహ్వానితులు ఒకరొకరుగా రాసాగారు.


మొదట వచ్చినవారిలో వజ్రపురి రాజు విక్రమసింహుడు ఒకడు. ఆయన్ను రాజు మహేంద్రదేవుడి వద్దకు తీసుకువెళ్ళారు.


విక్రమసింహులకు సుస్వాగతం! తమరిని చూసి చాలా కాలమయింది.
అవును మిత్రమా! అయితే, రాజధాని నుంచి తమరు కొంతకాలం దూరంగా ఉన్నట్టు విన్నాను. మీపై హత్యాయత్నం కూడా జరిగినట్టు తెలిసింది.



దుష్టులు నా సింహాసనాన్ని దొంగచాటుగా అధిష్ఠించాలని ప్రయత్నించారు. అయినా ఆ కుట్రను, సరైన సమయంలో భగ్నం చేశాం.
అలాగా! అవన్నీ నాకు తెలియదు. తమరు క్షేమంగా ఉన్నారు. చాలా సంతోషం!



సుపరిచిత వ్యక్తులు కొందరు కనిపించడంలేదు. నరేంద్రదేవుడు, ఆయన కుమారుడు ఎక్కడ?
నన్ను గద్దె దింపడానికి వాళ్ళు కుట్రపన్నారు. ప్రధానమంత్రి హత్యావిషయంలో నరేంద్రదేవుడు కీలకపాత్ర వహించాడని అనుమానిస్తున్నాను.



ఇంతకూ ఆయన మీ బావమరిది కదా.... ఆయనకు....


నిజానికి నా తరువాత రవీంద్రదేవుడే సింహాసనానికి వారసుడు కావాలని ఆశించాను. అంతలోనే తండ్రీకొడుకులు పేరాశతో కుట్రపన్నారు. తండ్రి అయితే మరీ, భూతవైద్యం, మాయమంత్రాలలోకి దిగాడు.
ఆ తరువాత ఏం జరిగింది?



మా ప్రధానమంత్రి కుమారుడు ఆదిత్యుడు నా రక్షణకు వచ్చాడు. నన్ను రాజధాని నుంచి రహస్య ప్రదేశానికి తీసుకువెళ్ళాడు. మొసళ్ళబారి పడి నరేంద్రదేవుడు కాళ్ళు పోగొట్టుకున్నాడు.


మొసళ్ళ బారిపడ్డాడా?
విక్రమసింహుడు, మొసళ్ళతో సంబంధమున్న పాత సంఘటను గుర్తు తెచ్చుకుని మహేంద్రదేవుడికి వివరించాడు.


నాకు బాగా గుర్తుంది. మేమిద్దరం ఒకసారి గురుకుల సమీపంలో ఉన్న నదిలో దిగి ఈతకొడుతూండగా ఒక మొసలి మామీదికి వచ్చింది.


మొసలికి ఎదురైతే, అపాయం తప్పదని అతనికి తెలుసు.


అందువల్ల, అతడు నీళ్ళ లోపలికి వెళ్ళి మొసలితో తలపడడానికి నిర్ణయించాడు.


నదిలోకి దూకి, మొసలితో పోరాడి, దాన్ని వెల్లకిలా తిప్పి దానిపై కూర్చున్నాడు.


ఆ తరువాత కత్తితో దాని పొట్టపై పొడిచి చీల్చాడు.




నదీ జలం ఎర్రగా మారిపోయింది. నన్ను గట్టు మీదికి వెళ్ళమని కేకవేశాడు. అతడు ప్రదర్శించిన ధైర్యం నేనెన్నటికీ మరువలేనిది.
-(ఇంకా వుంది)

మన సాంస్కృతిక ఉత్సవాలు

రక్షాబంధన్



తోబు ట్టు మల వు ధ్య నెలకొన్న గువా ను రాగాలకు సింకేతంగా అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ము ల వు ణికట్టు కు కట్టే పిట్టుదారాన్ని 'రాఖీ' లేదా 'రాబంధన' అంటారు. వూ వూ లు అర్థంలో దీనిని పిండు గ అని చెప్పడానికి లేదు. ఎంధు కంటే ఇది కుటు ంబానికే పరిమితమైనది. ఆ రోజున అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ము ల ఇళ్ళకు వెళ్ళి చేతికి రాఖీ కట్టి, వు ధు ట తిలకం దిద్ది దీర్ఘాయు తో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ తలపైఅ ంతలు చల్లు తారు. వారి గువా ను రాగాలను గు ర్తించి అన్నదమ్ము లు వారికి సిదా సిర్వవేళలా ర ణగా ఉండగలవు ని వూ ట ఇస్తారు. రాఖీ కట్టడానికి ముందు దానికి పూజ చేస్తారు. ఇది అన్నా-చెల్లె; అక్కా-తమ్ముడు వీరికి సింబంధించిన పిండు గే అయి నప్పటికీ, ఆ రోజు అందరూ ఒక చోట చేరు తారు గనక, పిండివంటలతో భోజనం చేస్తారు.

రాబంధన ఉత్తర భారతదేశంలో చాలా ప్రసిద్ధి. అయి తే, తోబు ట్టు మల అను రాగ బంధానికి సింబంధించినదిగనక, ఇతర ప్రాంతాలలోనూ ఆరోజు అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ములను కలుసుకుని రాఖీ కట్టడం ప్రాచుర్యం పొందుతోంది. దీనికి మత సంబంధమైన ప్రాముఖ్యత ఏదీ లేకపోయి నప్పటికీ ప్రాచీన సింప్రదాయ ంగా వస్తోంది.

వు హాభారతంలో ద్రౌపది స్వ వు ంగళిగా ఉండాలని కోరు కుంటూ శ్రీ క ష్ణు డికి రాఖీ కట్టిన సింఘటన కనిపిస్తుంది. ఇక వు న దేశ చరిత్రను పరిశీలిస్తే-రాబంధన సింప్రదాయ ం గు రించి విన్న అలెగ్జాండర్ భార్య, పురుషోత్తముడికి రాఖీ కట్టినట్టు చెబుతారు.

వు నదేశానికే విలక్షణమైన ఈ పండుగ అన్నాచెల్లెళ్ళ, అక్కాతమ్ముళ్ళ అనురాగ బంధాలను వు రింత పటిష్టంగా ఉంచడానికి దోహదం చేస్తున్నది. ఈ సింవత్సరం ఆగస్టు 9వ తేదీ రాబంధన వస్తున్నది.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....



విజ్ఞాన వీచికలు :

కాకి కబుర్లు

మనలో చాలా వు ందికి బాగా తెలిసిన పి ి కాకి. వేలాది సింవత్స రాలు గా కాకులు వు నుషు లతో సిహజీవనం సాగిస్తున్నాయి . అయి నా వాటిని గు రించి ఎవరూ పట్టించు కోవడం లేదు . అయి తే, ఇటీవల జరిగిన కొన్ని అధ్యయ నాల ద్వారా కాకులు సిగటు స్థాయి కన్నా ఎక్కువ తెలివికలిగి ఉన్నాయ ని తెలియ వచ్చింది.

కాకులు 'నేఫ్తలీన బాల్స్' వీ ద నాట్యం చేయ డానికి వు క్కువ చూ పితాయ ని శాస్త్రవేత్తలు తవు పరిశోధనల ద్వారా తేల్చిచెప్పారు. కాకుల పాదాలకు అంటు కుని వున్న బ్యాక్టీరియా ను నేఫ్తలీనలోని రసాయ నాలు నశింపి జేయ డంవల్ల కాకులు వాటి వీ ద నాట్యం చేయ డానికి ఇష్టి పిడతాయ ని పిరిశోధకులు కను గొన్నారు . సి ప్రసిద్ధ జంతు శాస్త్రవేత్త బెర్న్‌హార్డ్ గ్రిమెక్ – అగ్గిపుల్ల వెలిగించడం నేర్చుకున్న కాకులు, వెలుగుతూన్న అగ్గి పుల్లలను తమ రెక్కల కింద పట్టుకోవడం గమనించాడు. కాకులు భూమ్యాకర్షణ శక్తిని చక్కగా ఉపియో గించు కుంటాయి . గు డ్ల పెంకును వు క్కుతో పొడిచి పిగలగొట్టలేనప్పుడు కాకులు గు డ్లతో పైకి ఎగిరి, వాటిని కిందికి పిడేస్తాయి . ఇదెలా ఉంది?

మన పరిసరాలు



మంచు ఆశ్చర్యం

సూర్యతాపిం గు రించి వు నకందరికీ తెలు సి . వేసివిలో వు ండే ఎండలు అందరికీ అను భవవే . అయి తే, సూ ర్య కిరణాలు వు ంచు ను కరిగించ లేవంటే వు నకు నవ్మశక్యం కాదు . అయి తే, అది అ౯రాలా నిజం!

కొత్తగా ఏర్పడిన వు ంచు దాని వీ ద ప్రసిరించే 90 శాత ం సూ ర్య కిరణాలను పరావర్తనం చెందేలా చేస్తాయి. అందువల్ల వేడిలోపలికి ప్రవే శించి వు ంచు ను కరిగించేస్థాయి కి చేరు కోదు . వు రి వు ంచు ఎలా కరు గు తు ందని మీరు అడగవచ్చు. అది సముద్రం నుంచి వీచే వెచ్చని గాలికి కరు గు తు ంది!

వు ంచు గట్టిపడి దృఢమైన గడ్డగా తయారయినప్పుడు దాని మీద పడే వూ డింటరెండు వంతు ల సూ ర్యరశ్మిని గ్రహి ంచినప్పటికీ దాన్ని కరిగించడం సూ ర్యరశ్మికి వు రీ కష్టవు వుతు ంది. ఎందుకంటే ఇది అనేక పొరలగుండా లోపలికి వెళ్ళవలసి ఉంటుంది. అందువల్ల చివరగా గ్రహించబడే వేడికి–ద్రవీకరణ స్థాయి కి ఉష్ణోగ్రతను పెంచే శక్తి, చిక్కదనం ఉండదు .

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?



కొవ్వొత్తుల రహస్యం

కొవ్వొత్తులు ఇవాళ రకరకాల పరిమా ణాలలో, ఆకారాలలో లభ్యవు మతు న్నాయి. రంగ రంగ ల కొవ్వొత్తులు కూడా వస్తున్నాయి. సంతోషకరవు గ శు భ సవు యా లలో కొవ్వొత్తులు వెలిగిస్తారు. కొవ్వొత్తి వెలిగాక ఆ మైనం ఏవు మతు ందని ఆశ్చర్యం కలగవచ్చు. ఈ రహ స్యం తెలు సు కోవాలంటే ము ందు వు నం కొవ్వొత్తిని దేనితో తయా రు చేస్తారో తెలు సుకోవాలి. కార్బన, హైడ్రొజన వు శ్రవు ంతో ఈ వాక్సను అంటే మైనాన్ని తయా రు చేస్తారు. కొవ్వొత్తి వెలిగేప్పుడు, కార్బనగా అంటే బొగ్గు మిశ్రు సు వాయు మగా గాలిలోని ఆక్సిజనతో అంటే ప్రాణ వాయు మతో కలిసి కార్బన డైయాక్సైడ ఏర్పడు తు ంది. హైడ్రొజన ఆక్సిజనలో కలిసి నీటిఆవిరి తయారవుతుంది. ఈ రెండు రసాయనిక చర్యలు జరిగే సమయంలో, మైనం ఉపయోగించబడిన కొవ్వొత్తి పొడవుతగ్గి పోతూ వస్తుంది.

మన దేశం క్విజ్

ఆగస్ట్ **15**న మరో స్వాతంత్ర్య దినోత్సవం రానున్నది. ఈ సందర్భంగా ఈ క్విజ్ ద్వారా స్వాతంత్ర్యోద్యమాన్ని ఒకసారి గుర్తుచేసుకుందాం.

1. ప్రథవు కాంగ్రెస్ వు హాసభను ఒక నగరంలో జరపాలను కుని, ఆ తరవాత వు రో నగరానికి మా ర్చారు. ఏ నగరానికి మా ర్చారు? ఎందు కు మా ర్చారు?

2. స్వాతంత్ర్యానికి పై ర్వం- డా. అనీబిసేంట, సరోజినీ నాయు డు, నెల్లీసెనగు ప్త ఒక ముఖ్యమైన పదవిని నిర్వహించారు. అ పదవి ఏవు టి?



3. భారత జాతీయు పతాకంలో మూ డు రంగు లను ఎప్పుడు స్వీకరించారు?

4. జన గణ వు న మొట్టమొదటి సారిగా ఎప్పుడు, ఎక్కడ పాడ బడింది?

5. 1929 జూన 14వ తేదీ, లాహోర్ సేంట్రల జైల్లో బంధించబడ్డ గొప్ప విప్లవ వీరు డు నిరాహార దీక్ష ప్రారంభించాడు. ఎవరాయన? నిరాహార దీక్ష ఎన్ని రోజులు సాగింది?

(సమాధానాలు 66వ పేజీలో)



ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫోటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని
వ్యాఖ్యలు రాయ గలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



MACHIRAJU KAMESWARA RAO



N. SUKUMAR

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా
మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు అక్టోబర్ 2006 సంచికలో ప్రచురిస్తాం.
ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.
ఫోటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

అభినందనలు

జూన్ నెల పోటీ ఫలితాలు

సీ. హెచ్. అప్పలరాజు
ఎ.ఎమ్.డి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
కాకినాడ - 533 001.

ఫోటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో : సీపాయి నమస్తే,
చెల్లాయ్!
రెండవ ఫోటో : సంతోషంరా, అన్నాయ్!



సమాధానాలు :

1. 1885లో పైనా నుంచి బొంబాయికి మార్చారు.
2. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవి.
3. 1947 జూలై 22వ తేదీ.
4. 1911 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో.
5. జతీంద్రనాథ్ దాస్. 63 రోజులు, ఆ తరవాత ఆయన జైల్లోనే మరణించారు.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

CHANDAMAMA(Telugu) AUGUST 2006
Regd. with Registrar of Newspaper for India No. 1114/57. Regd No. TN/CC(S)Dn/159/06-08
Licensed to post WPP - Inland No.TN/CC(S)Dn/84/06-08, Foreign No. 85/06-08